తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం 24 ఏప్రిల్ 2025 | పేజీలు : 8



# ఆర్‌టిసి బస్టాండా.. భువనగిరిలో ఆటోలదే రాజ్యం

# ప్రైవేట్ వాహనాలకు అడ్డానా?



**భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 23 (జనంసాక్షి)** ప్రయాణికులకు కోసం ఆర్టీసీ బస్టాండ్ ల లో బస్సులు రాకపోకలు సాగి స్తుంటాయి. అందుకు విరుద్ధంగా భువనగిరిలో ప్రైవేటు ఆటోలు వాహనాలది జోరు సాగుతుంది. ప్రయాణికులకు అనువుగా కోట్లాది రూపాయలు వెచ్చించి బస్టాండ్ లు నిర్మిస్తే, అధికారులు అలసత్వం పోలీసుల నిర్లక్ష్యం పుణ్యమా అంటూ ,యదేచ్ఛగా ప్రైవేటు వాహనాలు, ఆటోలు నిబంధనలు అతిక్రమించి బస్టాండ్ ప్లాట్ ఫారం ల చుట్టూ తిరుగుతూ ప్రయాణికులను అయో మయం కు గురి చేస్తున్నా పట్టించుకునే నాధుడు లేడు అనే విమర్శలు విని పిస్తున్నాయి. జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణం ఎంతో చారిత్రాత్మకమైన చరిత్ర కలిగిన ప్రదేశం. రద్దీతో కూడుకున్న బస్టాండ్ కు మిగతా 2లో



# భూ భారతి ఇందిరమ్మ బ్రాండ్

- రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టం రూపకల్పన
- ప్రభుత్వ భూములు రక్షించాలి చట్టం అమలులో అధికారులు తప్పు చేస్తే చర్యలు
- రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

3లో

## భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



**మధిర, జనంసాక్షి:** ప్రభుత్వం అమలు చేయనున్న భూ భారతి కొత్త ఆర్డీఆర్ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం మధిర స్థానిక క్లబ్ కాంప్లెక్స్ కళ్యాణమండపం నందు భూ భారతి కొత్త ఆర్డీఓఆర్ చట్టంపై మిగతా 2లో

## కోదాడ విద్యార్థికి స్టేట్ ర్యాంక్



కోదాడ,జనంసాక్షి: కోదాడలోని నయానగర్ కు చెందిన నరగిరి నాధుడిని గోకుల్ సీతారామ్ కి మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగం నందు 470 మార్కులకు గాను 467 మార్కులు సాదించారు.దీంతో ఆ కాలనీలో ఉన్న పలువురు నేతలు అభినందించారు.కాగా విద్యార్థి పదవ తరగతి కోదాడలోని ఎస్ఆర్ఎం విద్యాసంస్థలో అభ్యసించారు.మార్కులు సాధించిన విద్యార్థికి తల్లితండ్రులు రంగాచార్యులు,చైతన్య కమల కుమారి,అమ్మమ్మ తాతయ్య కళాశాల సిబ్బంది అభినందించారు.



## భూభారతి రైతులకు ఎంతో మేలు : కలెక్టర్

**చర్ల (జనంసాక్షి):**
భూభారతి చట్టం రైతులకు ఎంతో మేలు చేకూర్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్పష్టం చేశారు. చర్ల లోని స్థానిక నందీశ్వరుడు కళాభవన్లో భూభారతి చట్టంపై ఆర్డీవో దామోదర్ అధ్యక్షత బుధవారం జరిగిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తో కలిసి ఆయన ప్రసంగించారు. భూమి హక్కులకు ఈ చట్టం ఎంతో భద్రం కలుగుతోందన్నారు.. భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈచట్టం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ చట్టంలో కీలక అంశాలను కలెక్టర్ వివరించారు. రికార్డుల్లో తప్పుల సవరణలు, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ ఇలా అనేక భూ సమస్యలకు భూభారతి పరిష్కారం చూపుతోందన్నారు సాదా బైనమా కు సంబంధించిన 9 లక్షల మందికి ఈ చట్టం ద్వారా ఉపయుక్తంగా ఉంటుందన్నారు.. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీను, సొసైటీ చైర్మన్లు పరుచూరి రవికుమార్,, అచ్యుత శ్రీనివాసరాజు, తాసిల్దార్ శ్రీనివాస్, ఏ డీ ఏ సుధాకర్, ఏ ఓ లావణ్య, రైతులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి బస్టాండా.. ప్రైవేట్ వాహనాలకు అడ్డానా?



అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. వ్యాపార ,వాణిజ్య, సముదాయాల తో రాష్ట్రంలోని చెప్పుకోదగ్గ ఆదాయ వనరులు ఉన్న కేంద్రం.

రాష్ట్ర రాజధానికి 50 కిలోమీటర్ల లోపు ఉన్న పట్టణం నుంచి నిత్యం విద్య , ఉద్యోగ, వ్యాపార లతోపాటు ఇతర రంగాల వారు ఉపాధి తదితర అంశాలు సంబంధించిన వారు అనునిత్యం వేలాదిమంది రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా భక్తుల రాకపోకలకు ప్రధాన మార్గం. తెలంగాణ సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టకు భువనగిరి పట్టణము గుండా వెళ్లాల్సిందే, ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పట్టణంలో స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రం కు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పేరుందిన భువనగిరి ఎల్లమ్మ దేవాలయం లతోపాటు ప్రసిద్ధి చెందిన నాగిరెడ్డిపల్లి శైవ క్షేత్రం కొలనుపాక, భువనగిరి దుర్గం లాంటి చెప్పుకోదగ్గ ప్రదేశాల కు భువనగిరి ప్రధాన కేంద్రం అటు హైదరాబాదు -వరంగల్ జాతీయ రహదారిపై ఉన్న భువనగిరి ,మరోవైపు నల్లగొండ, గజ్వేల్, తిరుమలగిరి-సూర్యాపేట లకు కూడలి, ఆ క్రమంలో పట్టణంలో ప్రయాణికుల రాక పోకలు చెప్పుకోదగ్గట్టుగానే ఉంటుంది. ఈ క్రమంలో ఆటో వాళ్ళ జోరు సాగిస్తున్నారు. భువనగిరి బస్టాండ్ లో బస్సు నుంచి కాలు కింద పెట్టక ముందే ఆటోను డోర్ దగ్గర ఆపి తీసుకు వెళ్లేందుకు తాపత్రయంతో ఆటోల మధ్య పోటీ పడుతుంటారు. ఆ క్రమంలో అనేకమార్లు ప్రమాదాల అంచుల్లో కాలం గడుస్తుంటుంది అనేది తెలుస్తుంది. వీటితోపాటు ముఖ్యంగా భక్తుల సంఖ్య గణనీయంగానే ఉంటుంది. ఇదే అదునుగా భావించి పట్టణంలో అడ్డదిడ్డంగా ఇష్టానుసారంగా డబ్బులు పిండి వసూలు చేయడం జరుగుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడు లేరు అనే ఆవేదనలు వినిపిస్తుంటాయి. ఆటో వాళ్ళ ఎలాంటి నిబంధనలు పాటించరు . అందరిని ఇబ్బందులు కలిగించే టట్టుగా వ్యవహరిస్తుంటారు అని ప్రయాణికుల గగ్గోలు.

**ఆటో అంటే అమర్యాద**

వీటికి తోడు బస్ స్టాండ్ నలువైపులా ప్రైవేటు వాహనాలు కుప్పలు తెప్పలుగా నిలుపుదల చేస్తారు. ద్విచక్ర వాహనాలు కార్లు ఇతర మోటార్లు రాకపోకలు అడ్డదిడ్డంగా ఆపడం తో పాదా చారులు వెళ్లే ప్రయాణికులకు నానా అవస్థలు తంటాలు పడుతుంటారు. బస్టాండ్ లో సెక్యూరిటీ గార్డులు ఉన్నప్పటికీ ఫలితం శూన్యం అంటున్నారు. కాలక్షేపం చేయటం కొరికె ఉన్నట్లుగా అనిపిస్తుంది అంటున్నారు. ఏది ఏమైనా భువనగిరి బస్టాండ్ లో ఆటోలను నియంత్రించకపోతే ప్రయాణికులకు అవస్థలు ఇబ్బందులు తప్పవు అంటున్నారు .పోలీస్ శాఖ వారు ఆటోల పై దృష్టి సారించి డ్రైవింగ్ లైసెన్స్ లు ఉన్నవారు సొంత వాహనాల వాళ్ళు ఎంతమంది వాహనాలు ఎంతమంది నడుపుతున్నారు . యూనిఫామ్ డ్రెస్ కోడ్ పాటిస్తున్నారా అనే విషయం గతంలో పట్టించుకున్న ఇప్పుడు పట్టి పట్టనట్లు గా వ్యవహరిస్తున్నారు అనే విమర్శలు ఉన్నాయి. ప్రమాదాల అంచుల్లో ప్రయాణాలు ఆటోలు ఇతర ప్రైవేట్ వాహనాలు ఆర్టీసీ బస్సులకు ఎదురుగా రావటం, బస్సుల వెనకాల నిలపదల చేయటం, ప్రయాణికుల ను ఎక్కించుకునే క్రమంలో వీటికి తోడు పలుమార్లు బస్సులకు ఆటోల మధ్యన ఇతర వాహనాల మధ్యన ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికీ గొడవలు సర్వసాధారణం అయిపోయాయి ఎటు వచ్చిన ప్రయాణికులకు ఇబ్బందులు అని నిట్టూర్పులు ప్రధానం అయ్యాయి.



# డా.రవి బాబుకు ఘనంగా సన్మానించిన మణుగూరు వైద్యులు..

◆ **గిరిజన ప్రాంతాలలో పేదలకు మెరుగైన వైద్యం**

◆ **ప్రతి ఆసుపత్రిలో 90 శాతం వైద్యులు నియమించిన ఘనత ఆయనదే..**

**మణుగూరు, ఏప్రిల్ 23 (జనంసాక్షి)**

ఏజెన్సీ ప్రాంతాలలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు పూర్తి సహాయ సహకారాలు అందించిన జిల్లా ప్రధాన ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ జి. రవి బాబుకు మణుగూరు ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది ఘన స్వాగతం పలికారు. బుధవారం మణుగూరు ఏరియా హాస్పిటల్ సందర్శించి రోగులకు మెరుగైన వైద్యం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతం లో ఉన్న గిరిజనులకు మంచి వైద్య సేవలు అందించే విధంగా చర్ల, భద్రాచలం, మణుగూరు, బూర్గంపాడు, పాల్వంచ,ఇల్లందు, అశ్వరావుపేట ఆసుపత్రిలో 80 నుంచి 90 శాతం వరకు వైద్య సిబ్బందిని నియమించిన ఘనత ఆయనదే..ప్రతి ఏరియా హాస్పిటల్ లో రోజుకి 300 నుంచి 600 పైచిలుకు రోగులు వైద్య సేవలు పొందుతున్నారు. కిడ్నీ రోగుల కోసం ప్రతి హాస్పటల్ నందు డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేసి వారికి అనునిత్యం వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రవీందర్ భారతిలో ఉత్తమ అధికారిగా బహుమతి అందజేసి ఘనంగా సత్కరించారు. రాష్ట్రస్థాయిలో అవార్డు పొంది మొదటిసారిగా మణుగూరు ఏరియా ఆసుపత్రి వచ్చిన సందర్భంగా మణుగూరు వైద్య సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం ఓ డాక్టర్ గౌరీ ప్రసాద్, డాక్టర్ సాయి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కృష్ణ శ్రీ,డాక్టర్ ప్రణవ్, నర్సింగ్ సూపర్నెంట్ జయ, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ ఝాన్సీ, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి సంజీవరావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

**కారేపల్లి, ఏప్రిల్23(జనంసాక్షి) :**



సీనియర్ జర్నలిస్టు తేళ్ల శ్రీనివాసరావు కుమారుడు రవి వివాహ వేడుకకు వైరా, ఇల్లందు ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్ నాయక్, కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్సీ లావుడ్యా రాములునాయక్, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు లు హాజరైనారు. బుధవారం కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగిన వివాహ వేడుకకు వేరువేరుగా హాజరై వారు వధువరులను ఆశ్వీరదించారు. వధువరులను ఆశీర్వదించిన వారిలో టాస్క్ ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## నిఖిల్ కేదార్ ఈశ్వర్ కి ఘన సన్మానం

**పినపాక, ఏప్రిల్ 23(జనంసాక్షి):**

పినపాక మండలం, సీతంపేట గ్రామానికి చెందిన బండారు నరసింహయ్య,సరిత దంపతుల కుమారుడు నిఖిల్ కేదార్ ఈశ్వర్ మంగళవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో 995/1000 స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించినందుకు సీతంపేట గ్రామపంచాయతీలో పినపాక ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, గ్రామ ప్రజల సమక్షంలో నిఖిల్ కేదార్ ఈశ్వర్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పినపాక మండలం, సీతంపేట గ్రామానికి చెందిన నిఖిల్ స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించటం గ్రామానికి,మండలానికి గర్వకారణంగా ఉందని, స్టేట్ రెండో ర్యాంక్ సాధనలో తల్లిదండ్రులు విద్యార్థి చదువు పట్ల చూపించిన శ్రద్ధ ప్రతి ఒక్కరికి ఆదర్శమని,విద్యార్థులు అంకితభావంతో చదివితే ఎంతటి ఫలితాన్ని అయినా సాధించి తీరుతారని దీనికి ఇదే ఉదాహరణగా భావించి ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టపడి చదువుతూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీతంపేట గ్రామస్తులు ఆ విద్యార్థిని అభినందించారు.

## అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం ఏప్రిల్ 23 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా 49 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మండలంలోని 49 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల అధికారులు, మండల నాయకులు సమన్వయంతో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండిశెట్టి కృష్ణమూర్తి, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, ఆర్డీవో నరసింహారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ... అపరిష్కృతంగా ఉన్న భూసమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. భూమి ఎక్కడ,కొలతలు అధునాతన జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి, కొలతలు, హద్దులు శాశ్వతంగా నిర్ణయించడం, ఆతర్వాత యాజమాన్యం నిర్ధారించడంచేపట్టడం జరుగుతుందన్నారు. కొనుగోలు రిజిస్ట్రేషన్ ద్వారా అయితే, తహసీల్దార్‌కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తవుతుందని, రిజిస్ట్రేషన్ కానప్పుడు విచారణచేపట్టడంజరుగుతుందని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులకు విచారణ చేసి, సంబంధితఅందరికి నోటీసులు జారీచేసే, ఆ తదుపరి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.వారసత్వం ద్వారా భూమి ఉంటే, కుటుంబసభ్యులందరు ఒప్పుకుంటే ప్రక్రియ పూర్తిచేస్తామని తెలిపారుఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఖమ్మం ఆర్డీవో జి.నర్సింహారావు భూ భారతి-కొత్తఆర్ఆర్ చట్టం గురించి, చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్‌ప్రక్రియ, సాదా బైనామా క్రమబద్ధీకరణ, మ్యుటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూరికార్డు/ ఖాతాలు, సమర్థ అధికారి, అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్‌ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలనుఅధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల తహసీల్దార్ రాంబాబు,కుమార్, ఏ డి ఏ విజయ్ చంద్ర మండల వ్యవసాయ అధికారి సాయి దీక్షితులు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్,మధిర ఏఎంసీ చైర్మన్ నరసింహారావు, అధికారులు, రైతులుతదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఆర్టీసీ కండక్టర్ కూతురు పూజ

**ఖమ్మం, (జనం సాక్షి):**



ఆర్టీసీ కండక్టర్ కూతురు ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో సత్తా చాటింది. కొత్తగూడెం డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న పర్వీన్ కూతురు పూజ ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో 440 కి గాను 430 మార్కులు సాధించింది..ఆమెకు కళాశాల యాజమాన్యం, కుటుంబ సభ్యులు, ఆర్టీసీ సిబ్బంది అభినందనలు తెలియజేసారు.

# భూ భారతి ఇందిరమ్మ బ్రాండ్





**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** భూ భారతి ఇందిరమ్మ బ్రాండ్ అని, రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా మేధావుల, రెవిన్యూ నిపుణులు, ప్రజల సూచనలతో భూ భారతి చట్టం రూపొదించటం జరిగిందని రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం నూతనకల్ మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో జరిగిన భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సుకు భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ లతో కలిసి మంత్రి పాల్గొని మాట్లాడారు. ప్రజలందరి దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం పేద వారి భూములకి భద్రత కల్పించేలా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజు ఏప్రియల్ 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా భూ భారతి చట్టం ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ధరణి చట్టం నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు స్వార్థం కొరకు పేదల భూములు ఆక్రమించేందుకు వీలుగా ఇలాంటి చట్టం ఎక్కడ లేదని, ప్రజల మధ్యకి వెళ్తే చిన్న చిన్న సమస్యలు కూడా అధికారులు పరిష్కరించేలా అధికారాలు లేకుండా తహసీల్దార్లను అడిగితే కోర్ట్ కి వెళ్ళి పరిష్కరించుకొమని అంటున్నారని,ఇలా నాలుగున్నర సంవత్సరాలు తిరుగుతున్నప్పటికి సమస్యలు తీరలేదని అట్టి ధరణిని బంగాళఖాతంలో పడవేసి వైఫల్యాలు ఎలా పరిష్కరించాలో కోదండ రాంరెడ్డి ఆధ్వర్యంలో కమిటీ వేసి పెండింగ్ లో ఉన్న 2.46 లక్షల దరఖాస్తులతో పాటు నేటి వరకు 3.5 లక్షల ధరఖాస్తులు పరిష్కరించటం జరిగిందని తెలిపారు.ఈ కమిటీ 15 నెలలు 18 రాష్ట్రాలలో తిరిగి మంచి రెవిన్యూ అంశాలు స్వీకరించటం జరిగిందని, ప్రజల అభిప్రాయాలు, రెవిన్యూ అధికారులు, నిపుణులు ద్వారా అభిప్రాయాలు సేకరించి మంచి వాటిని రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టం రూపొదించటం జరిగిందని తెలిపారు.ధరణి-2020 చట్టం చేశారు కానీ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ రూపొందించలేదని, సాదాబైనామా 2020 అక్టోబర్ లో దరఖాస్తు తీసుకున్నారు కానీ అమలుకి చట్టంలో సాధాబైనామా అంశం లేకపోవటంతో కోర్ట్ రద్దు చేయటం జరిగిందని, ఇలా చాలా మంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు.భూ భారతి చట్టం 2025లో 90 రోజుల్లోనే రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ రూపొందించి పేదవారికి ఉపయోగపడేలా అధికారులను గ్రామాలకి పంపించి అక్కడే సమస్యలను పరిష్కరించేలా చేస్తారని, మిగిలినవి ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా భూ భారతి చట్టం రూపొదించటం జరిగిందని అన్నారు.రాష్ట్రంలో 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు చేయటం జరుగుతుందని, అలాగే రాష్ట్రంలోని అన్ని మండలాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, తదుపరి జూన్ 2 నుండి తహసీల్దార్లు గ్రామాలకే వచ్చి సమస్యలను రూపాయి తీసుకోకుండా పరిష్కరిస్తారని తెలిపారు.రాష్ట్రములో 9.26 లక్షల సాదాబైనామా ధరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. మిస్సింగ్ సర్వే నెంబర్ లాంటి సమస్యలను, ఒక్క సర్వే నెంబర్లో భూ సేకరణ జరిగిన వాటిని అలాగే కోర్ట్ కేసు ఉన్న వాటిని మాత్రమే నిషేధిత జాబితాలో ఉండేలా,మిగిలిన రైతుల భూములు పట్టా భూమిగా ఉండేలా ఆన్ లైన్ లో రూపాయి తీసుకోకుండా స్వీకరించి న్యాయబద్దమైన వాటిన్నింటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఆధార్ నెంబర్ వలే ప్రతి రైతుకి భూధార్ నెంబర్ ఇస్తామని, భూధార్ ద్వారా రైతు భూముల వివరాలు నమోదు చేస్తామని తెలిపారు.ప్రతి భూమిని రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు హద్దులతో కూడిన మ్యాప్ ని పట్టాదార్ పాస్ బుక్ నందు ప్రింట్ చేస్తామని తెలిపారు.రిజిస్ట్రేషన్ కాకుండా మిగిలినా భూములని రైతులు సర్వే చేపించుకుంటా అంటే వాటిని సర్వే చేసి వారి పాస్ పుస్తకంలో ప్రింట్ వేస్తామని తెలిపారు.ఇలా పేదవారి భూమికి భద్రత కల్పించేలా, పేదవారికి లాభం చేకూర్చేలా 34 అంశాలతో భూ భారతి చట్టం రూపొందించటం జరిగిందని అన్నారు.జిన్నారెడ్డి కుటుంబానికి చెందిన భూములకి సంబందించిన భూములను కొనుగోలు చేసిన రైతుల సమస్యలను మూడు రోజులలో సిసిఎల్ఏ, ప్రిన్సిపల్ సెక్రటరీ, కలెక్టర్ తాను కూర్చొని సమస్య పరిష్కరించేలా నిర్ణయం తీసుకొని రైతులకి న్యాయం చేకూర్చేలా కృషి చేస్తానని తెలిపారు.రైతులు ఎన్ని ఇబ్బందులు పడిన ధరణి లొసుగులను గత పాలకులు పరిష్కరించలేదని, జూన్ 2 నుండి ప్రతి గ్రామంలో అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు.చట్టం రైతులకి ఎలా మేలు అవుతుందో వారి కోరిక మేరకు చట్టం రూపొదించామని కానీ దానిని అమలు చేసే భాద్యత అధికారులదేనని,ఎవరైనా తప్పు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ స్థలాలు, వక్ఫ్ భూములు, అటవీ, దేవాదాయ భూములని రక్షించాలని ఎవరైనా ప్రభుత్వ భూములని కబ్జా చేస్తే భూ భారతి పోర్టల్ లో పిర్యాదు చేయాలని, దానిని రెవిన్యూ పెషికి వస్తుందని, ప్రతి రోజు పరిశీలిస్తానని తెలిపారు. సాధాబైనామా ధరఖాస్తులు పెట్టుకున్న తాళ్ల సింగారం గ్రామానికి చెందిన గుగులోతు రాములుకు చెందిన 3.12 ఎకరాల భూమి, కేతావత్ మల్లయ్య 1.20 ఎకరాలను క్రమబద్ధికరణకి గత పదేళ్లగా తిరుగుతున్నామని రైతులు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. ఓఆర్ సి దరఖాస్తు సూరారపు నర్సయ్య 0.20 ఎకరాలకి పాస్ బుక్ ఇవ్వాలని మంత్రిని కోరారు.అలాగే జిన్నారెడ్డి కుటుంబానికి చెందిన భూములు కొనుగోలు చేసిన రైతులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మీరు ఎక్కడికి వెళ్లకుండా అధికారులే మీ గ్రామాలకి వచ్చి సాధాబైనామా ధరఖాస్తులు,సెక్షన్ 8 ద్వారా ఓఆర్సి లను క్రమబద్దికరించి పాస్ పుస్తకాలు జారీ చేస్తారని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇండ్లలో తుంగతుర్తి నియోజవర్గానికి అధిక ప్రాధాన్యత నిచ్చి నాలుగు ఏండ్లలో అందరికి ఇల్లులు ఇస్తామని హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు తో లబ్ధిదారుల మోములో ఆనందం

## పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు: ఎమ్మెల్యే జారె

**చంద్రుగొండ, ఏప్రిల్ 23( జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మరో మారు ఇందిరమ్మ ఇల్లు లక్షలాదిమంది పేదలకు మంజూరు చేసిన ఘనత దక్కిందని అశ్వరావుపేట ఎమ్మెల్యే గారి ఆదినారాయణ అన్నారు. బుధవారం చంద్రుగొండ మండలంలో విస్తృత పర్యటన చేశారు. మద్దుకూరులో రాష్ట్రంలోనే మొదటి మోడల్ అంగన్వాడి భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎన్నికల హామీలో భాగంగా పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని చెప్పి దానిని నిజం చేసి ఈరోజు ఇల్లు మంజూరు చేసి బేస్ మట్టం లెవెల్ పూర్తయిన వాటికి లక్ష రూపాయలు వారి అకౌంట్లో వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. ప్రతిపక్షాలు సైతం ముక్కున వేలు వేసుకునే విధంగా పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో తమ ఉనికిని చాటుకోవడానికి కాంగ్రెస్ పార్టీ వారికి ఇల్లు ఇచ్చామని చెబుతూ బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను త్రోసిపుచ్చే విధంగా ఆ పార్టీ వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత మాకే దక్కుతుందని అటువంటి ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని ఇంకా రానివారికి రెండవ మూడవ ఫేసులో కచ్చితంగా వస్తాయని తెలిపారు. అంగన్వాడి భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభించి చిన్నారులకు అన్ని రకాలుగా సదుపాయాలు అందజేయడమే కాకుండా చదువుల్లో రాణించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు గాను లక్షలాది రూపాయలు మంజూరు చేసి పనులు పూర్తయిన సిసి రోడ్లు కోతులు బెడద లేకుండా సోలార్ ఫెన్సింగ్ ను ఏర్పాటు చేసి వాటిని ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి రానున్న రెండు నెలల్లో ప్రభుత్వ వైద్యశాల భవనాలు మరమ్మత్తులు పూర్తి చేసే విధంగా రూ అయిదు లక్షలు అక్కడికక్కడే మంజూరు చేశారు. అదేవిధంగా డార్మెటరీ ఎలక్ట్రిఫికేషన్ హెూమియోపతి వైద్యశాలకు అదనపు గదిని ఏర్పాటు చేస్తానని తెలిపారు. మండలంలో ఎక్కడికి వెళ్లినా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రజలు సాదరంగా ఆహ్వానించి సమస్యల సాధనకు కోట్లాది రూపాయలు వెచ్చించి పనులను త్వరితగతిన పూర్తి చేస్తున్నందుకు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమాలలో నాయకులు భోజ్య నాయక్, నల్లమోతు వెంకటరమణ తుమ్మలపల్లి సురేష్, ఫజల్ భక్ష్ ,బొర్రా సురేష్ ,సారేపల్లి శేఖర్, బడుగు కృష్ణవేణి, కిరణ్ రెడ్డి, బాబులాల్, ఆలకుంట రామదాస్, బుంగ శ్రీను ,చాపలమడుగు లక్ష్మణ్ ,రాములు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాద దాడి నీచమైన చర్య

## పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 23 ( జనంసాక్షి ) :** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యాట కులపై జరిగిన ఉగ్రవాద దాడి తనను తీవ్రంగా కలచివేసిందని పిసిసి కార్యవర్గ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాద అర్థరహిత హింసాకాండను అత్యంత తీవ్రమైన పదజాలంతో ఖండిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ దురదృష్టకర ఘటనపై డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు జరిపిన దాడి అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడటం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు తన హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉగ్రవాద దాడి భయంకరమైందని అమాయకులను చంపడం చాలా దారుణమని అన్నారు. ఇలాంటి అనాగరిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నానని తెలిపారు. దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఇలాంటి హేయమైన చర్యలకు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ట్రైబల్ ఫోరం జిల్లా సదస్సుని జయప్రదం చేయండి

- గిరిజనుల హక్కులని కాపాడుకుందాం
- ఫోరం కన్వీనర్ ముక్తి సత్యం పిలుపు

**భద్రాచలం ఏప్రిల్ 23 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జిల్లా సదస్సుని జయప్రదం చేయండని ట్రైబల్ ఫోరం జాకీ కన్వీనర్ ముక్తి సత్యం పిలుపునిచ్చారు. భారతదేశంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న అడవి ముద్దు బిడ్డలు ఆదివాసీల హక్కులను కాపాడుకుందామని, ఈ హక్కుల పరిరక్షణకై ఈ నెల 25న జిల్లా స్థాయి సదస్సు భద్రాచలంలో జరుగుతుందని, దీనికి అధిక సంఖ్యలో ఆదివాసి గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని ఆలిండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, రాష్ట్ర కన్వీనర్ సుర్ణపాక నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అనంతరం పోస్టర్ ల ఆవిష్కరణ చేశారు. ఆదివాసీల హక్కుల చట్టాలను ఉల్లంఘిస్తూ పాలకులే అటవీ ప్రాంతంలో ఆదివాసీలను వెల్లగొట్టడం కోసం దాడులు, హత్యలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. అటవీ ప్రాంతంలో 83 రకాల సంపద వారి చేతిలో ఉంటే ఆ ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నాలు కొనసాగిస్తోందని, ఆదివాసి గిరిజనుల హక్కులను కాపాడడం కోసం గతంలో ఈ ఆల్ ఇండియా ట్రైబల్ ఫారం జాతీయ రాష్ట్ర నిర్మాణ కమిటీలు ఏర్పాటు చేసుకుందన్నారు. ఇప్పుడు భద్రాద్రి జిల్లా నిర్మాణం సదస్సును నిర్వహిస్తుందని, దీనికి అధిక సంఖ్యలో ఆదివాసి, మేధావులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటిఎఫ్ జిల్లా నాయకులు మోకాల్ల రమేష్, సున్నం భూలక్ష్మి, తోట నాగమణి, సతీష్, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**పెన్ పహాడ్ ఏప్రిల్ 23 (జనంసాక్షి) :**

మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామానికి చెందిన బి.ఆర్ ఎస్ నాయకులు చెన్ను ప్రభాకర్ రెడ్డి,మోహన్ రెడ్డి తండ్రి చెన్ను మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం గ్రామానికి విచ్చేసి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీష్ రెడ్డి మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదే విధంగా అదే గ్రామానికి చెందిన బి.ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు కొండేటి వీరారెడ్డి తల్లి కొండేటి గోపమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు అనంతరం దోస పహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ దొంగరి సుధాకర్ కాలికి గాయమై అనారోగ్యంతో ఉండగా ఆయనను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు బి.ఆర్ ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు. ఆయన వెంట బి.ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యూగేందర్,మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం,సింగిల్ విండో చెర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతల జానకి రాంరెడ్డి,చెన్ను శ్రీనివాస్ రెడ్డి,కొండ జానకి రాములు, ఎల్లంల జగన్,అశోక్,తదితరులు ఉన్నారు.





# ప్రోగ్రెస్ కార్డులను అందజేసిన మండల విద్యాశాఖాధికారి

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 23 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లెనిన్ నగర్ ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలలో ప్రగతి పత్రాలను విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో మండల విద్యాశాఖ అధికారి యదు సింహరాజు చేతులమీదుగా అందజేశారు.మండల విద్యాశాఖ అధికారి ప్రభుత్వ పాఠశాల ఆవశ్యకతను తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈరోజు జరిగిన పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు టీ రమేష్ మాట్లాడుతూ... వేసవిలో తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు డి.హేమలక్ష్మి, తల్లిదండ్రులు రాఘవ, రఫీక్, పాషా, బీనా, లక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ ఫలితాలలో రెజొనెన్స్ ప్రభంజనం

**పాలేరు.ఏప్రిల్ (23) జనంసాక్షి**

జూనియర్. సీనియర్ ఇంటర్ ఫలితాలలో స్టేట్ ర్యాకుల తోపాటు రాష్ట్ర.స్థాయిలో.ప్రథమ స్థానాలలో. నిలిచారని. రిజొనెన్స్. కళాశాల డైరెక్టర్లు RVనాగేంద్ర.కుమార్,Kశ్రీధర్.రావు లుతెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ గణ విజయం.సాధించటానికి.పటిష్ట మైన. ప్రణాళిక.అనుభజ్ఞులైన.అధ్యాపక.బృందం బోధన అనుభవం. కలిగిన మేనేజ్మెంట్. కారణమన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన. విద్యార్థులను. అధ్యాపక. బృందాన్ని.అభినందించారు.ఇంటర్ ప్రథమ.. ద్వితీయ సంవ్సరంలలో ఎంపిసిలో. అధిక. మార్కులు. సాధించారు. అన్నారు. 950 పైగా. మార్కులు సాధించిన.విద్యార్డులు 169 మందికి. పైగా.ఉన్నారన్నారు.ఇంటర్. బై పి సి.విభాగంలో.950. మార్కులకు 22 మంది. విద్యార్థులు వుండటం.విశేషమన్నారు.ఇంతటి విజయం. సాధించ టానికి. ప్రణాళిక.భధ్దమైన.బోధన.వలనే సాధ్యమాన్నార అత్యుత్తమ. మార్కులు సాధించిన. విద్యార్థులను. వారి. తల్లి. తండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రోజెనెన్స్. కళాశాల. ప్రిన్సిపాల్. వి.సతీష్.. భాస్కర్.రెడ్డి.శాంతి.అధ్యాపకులు.పాల్గొన్నారు.



# పాఠశాలకు రూ.70 వేల విలువగల లాప్టాప్ వితరణ

**కల్లూరు ఏప్రిల్ 23 (జనంసాక్షి)**

కల్లూరు మండలం పెద్దకొరుకుండి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలకు మధిర మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కట్టా వెంకట నరసయ్య జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు రూ 70 వేల విలువగల లాప్టాప్ ను వితరణగా అందజేశారు.బుధవారం పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి ఆర్ఎస్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ లాప్టాప్ ను పాఠశాల హెచ్ఎం కు అందజేశారు. ఈ సందర్భంగా దాతలైన కట్ట కుటుంబ సభ్యులకు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ, మాజీ ఎంపిటిసి చిట్టిబాబు, స్థానిక ప్రముఖులు శ్రీనివాస్ రెడ్డి, మచ్చ హనుమంతరావు , జాస్తి వెంకటేశ్వరావు, చింతలపూడి ప్రసాద్ చింతలపూడి జనార్దన్ దేవభక్తిని రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని వినతి

**భద్రాచలం ఏప్రిల్ 23 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం పట్టణంలోని నాలుగో వార్డ్ పరిధిలో డాక్టర్ చంద్ర ప్రసాద్ వీధి, ఇందిరా మార్కెట్, ఆర్యవైశ్య సత్రం వీధి లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని నాలుగో వార్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ నాలుగో వార్డ్ మెంబర్ సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు మాట్లాడుతూ రోజురోజుకీ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో నాలుగో వార్డ్ పరిధిలోని కొన్ని ఏరియాలలో విద్యుత్ అప్ అండ్ డౌన్ అవుతూ లో వోల్టేజ్ సమస్యతో ఏసీలు, కూలర్లు కూడా తిరిగే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వార్డు పరిధిలో అనేకచోట్ల ఈ సమస్య ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు చొరవ చూపి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో చాలావరకు సమస్య పరిష్కారం అయిందని, అదేవిధంగా వార్డు పరిధిలో ఇందిరా మార్కెట్ డాక్టర్ చంద్ర ప్రసాద్ వీధి ఆర్యవైశ్య సత్రం పరిసర ప్రాంతాలలో సమస్య ఇంకా తీవ్రమవుతుందని ఈ ప్రాంతంలో కూడా ట్రాన్స్ఫారాలు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఇందుకు స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ వీలైనంత త్వరగా లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి ఫిరోజ్, వై ఉపేంద్ర, బి చైతన్య, ఎం వెంకటేశ్వర్లు, నజీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఈనెల 28 నుంచి 30 వరకు భూభారతి చట్టం పై అవగాహన సదస్సులు

కల్లూరు ఏప్రిల్ 23(జనం సాక్షి)

తెలంగాణ భూభారతి చట్టం 2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సత్తుపల్లి నియోజకవర్గం లోని మండల ప్రధాన కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం12:00 గంటల వరకు సత్తుపల్లిలో సిద్ధారం రోడ్ల గల ఎం.ఆర్ గార్డెన్స్లో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో గల సాయి సింధు ఫంక్షన్ హాల్ లో సదస్సు జరుగుతుందన్నారు. 29వ తేదీ మండల కేంద్రం కల్లూరు లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కల్లూరు లోని డీఎస్పీ ఫంక్షన్ హాల్ లో 29వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పెనుబల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు 30వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు తల్లాడ మండల కేంద్రంలోని ఆర్ బి గార్డెన్స్ నందు తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా 25వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఏనుకూరు మండల కేంద్రంలోని టిఎల్ పేట రోడ్ లో గల కమ్మవారి కల్యాణ మండపంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా తేదీలలో మండల కేంద్రాల్లో జరిగే భూభారతి అవగాహన సదస్సను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# వడదెబ్బ తగలకుండ జాగ్రత్తలు తీసుకోవాలి : డాక్టర్ కాటం రాజు

**చౌటుప్పల్, ఏప్రిల్ 23(జనం సాక్షి):** వడదెబ్బ తగలకుండ ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కాటం రాజు గౌడ్ అన్నారు. వేసవి కాలంలో తలెత్తే వడదెబ్బపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన వాల్ పోస్టర్‌ను బుధవారం తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాటం రాజుగౌడ్ మాట్లాడుతూ వేసవిలో తగిన జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ప్రజలకు వడదెబ్బ ప్రమాదాలు, లక్షణాలు ,నిరోధక చర్యల గురించి వివరించారు. రోజుకు కనీసం 3లీటర్ల నీరు తాగాలని, కొబ్బరినీరు, బుట్టల బియ్యం నీరు సేవించాలని సూచించారు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటుందని, ఈ సమయంలో బయటకు వెళ్లకూడదని అన్నారు. ఎండల వల్ల వడదెబ్బ




తగిలే ప్రమాదం ఉందని, అత్యవసరమైతే టోపీ, కళ్లద్దాలు ధరించి నీడలో నడవడం మంచిదన్నారు. శరీర ఉష్ణోగ్రత పెరగకుండా ఉండేందుకు కాటన్ దుస్తులు ధరించాలని, తెలుపు లేదా లైట్ కలర్స్ ఉత్తమమని ఇది చల్లదనం కలిగిస్తాయని అన్నారు. మసాలా, జంక్ ఫుడ్ మానేయాలని సూచించారు. ఎక్కువ మసాలా వంటకాలు, చిప్స్, ఫ్రైడ్ రైస్ తినడం వల్ల జీర్ణక్రియ మందకిస్తుందని,ఇవి శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయని అన్నారు. పెరుగు అన్నం, పల్స్ సూప్ వంటి వాటిని తీసుకోవాలని అన్నారు. రోజు రెండు సార్లు స్నానం చేయడం వల్ల శరీర వేడి తగ్గుతుంది. శరీరంలోని మురికి, చమురు పోయి చల్లదనం వస్తుంది. వాసనతో పాటు ఒత్తిడిని కూడా తగ్గిస్తూ, తాజాదనాన్ని కలిగిస్తుందన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. వీరి శరీరం వేడి తట్టుకోలేరు. వాళ్ళను బయట పంపేటప్పుడు టోపీ, నీరు, చల్లదనపు పదార్థాలు ఇవ్వాలి. రూములో వాతావరణం చల్లగా ఉండేలా చూడాలి కోరారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య సూచనలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో స్టాఫ్ నర్స్ ఖలీల్, ఫార్మసిస్ట్ ఉమా రాణి, తదితరులు పాల్గొన్నారు.





## మా పాప- మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో కార్పొరేటర్

### ఆడపిల్ల పుడితే తల్లిదండ్రులకు సన్మానం

**ఖమ్మం, (జనంసాక్షి) :** మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమం లో నిజాంపేట్ 42వ డివిజన్ లో దామల భార్గవ్ శిరీష దంపతులను బుదవారం ఐసీడీఎస్ ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు స్థానిక కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి పాప తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో ముందుంటున్నారు ఆడపిల్ల పుడితే భారంగా భావించకుండా భాద్యతగా పెంచి పోషించి బంగారు భవిష్యత్తు కల్పించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ సీడీపీవో వీరభ్రమ్మ, నిజాంపేట్ సెక్టార్ సూపర్వైసర్ విజయ కుమారి,ముంతాజ్ ,భవానీ, శ్రీదేవి, నాగమణి, నాగుల్ మీర, నాగమణి, ఫర్జానా, జరీనా, గీత, ధనలక్ష్మి, కల్పన, కావ్య, ఆశ వర్కర్ లక్ష్మీ అంగన్వాడీ హెల్పర్స్ పాల్గొన్నారు.

## తీపి పదార్థాల మాటున మత్తుచాక్లెట్లు

**పాలేరు. ఏప్రిల్ (23) జనంసాక్షి**
ఖమ్మం 2ఎక్సైజ్.&Çపోహబిషన్ ఇన్స్పెక్టర్.B చంద్రమోహన్ ఆధ్వర్యంలో సోదాలునిర్వహించగాఖమ్మం రూరల్ మండలంలోని గుర్రలపాడు గ్రామం ప్రస్తుత ఎదులాపురం . మున్సిపాలిటీ. పరిధిలోని. వినాయక గ్రానైట్ ప్యాక్ట్రీ వెనుక.కూలీల ఇల్ల. సముదాయం.మధ్యభానోత్ హరియాతండ్రి.పాచ్య.) ఇంటి. లోసుమారు. (5.880) కిలోల.గంజాయి చాక్లెట్లు పట్టు కోవటం. జరిగింది. వీరు ఒరిస్సా ప్రాంతం.నుండి గుర్తు తెలియని వ్యక్తుల నుంది. తక్కువ ధరకు.తెచ్చి.ఇక్కడ ఎక్కువ ధరకు అమ్ముకొంటూ నట్లవిచారణ లోతెలిసిందని ఎక్సైజ్ &ప్రోహబిషణ్ ఇనస్పెక్టర్ చంద్రమోహన్.తెలిపారు ఇట్టి దాడులలో ఇనస్పెక్టర్. B. చంద్ర మోహన్ n.నరేందర్ p&EHC. మరియు సిబ్బంది సురేందర్. కుమార్.Bగూరు ప్రసాద్ .మౌలంకర్.B. నరసింహ B. బద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ప్రైవేట్ స్కూల్లో వద్దు గవర్నమెంట్ స్కూల్లో ముద్దు

### ఎం ఈ ఓ కె వెంకట్ రెడ్డి

**మేళ్లచెరువు (జనంసాక్షి )**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేళ్లచెరువు ప్రధానోపాధ్యాయులు కె వెంకట రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మేళ్లచెరువు నందు బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం నుండి ఉచితంగా లభించే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, రెండు జతల యూనిఫార్మ్ ,మిడ్ డే మీల్స్ రాగిజావ ,స్కూల్ లోని డిజిటల్ బోర్డ్స్ ,సైన్స్ ల్యాబ్, విశాలమైన క్రీడా స్థలము మరియు క్రీడా పరికరములు , సాంస్కృతిక కార్యక్రమాల గురించి ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. గ్రామం లోని తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించింది.

## అనంతగిరి మండలంలో కేంద్ర బృందం పర్యటన

**కోదాడ,జనంసాక్షి:**
అనంతగిరి మండలంలో బుధవారం కేంద్ర బృందం పర్యటించింది. గతంలో ఎంపీ నిధుల ద్వారా మంజూరు అయినటువంటి అభివృద్ధి పనులు పరిశీలనలో భాగంగా మండలంలోని శాంతినగర్ అనంతగిరి, పాత గోల్ తండా, అజ్మీర తండా గ్రామాలలో పర్యటించారు. ఎస్.కె ఖలీల్ ఆధ్వర్యంలో ఈ బృందం పలు రికార్డులను పరిశీలించారు. పూర్తిస్థాయిలో పనులకు సంబంధించి ఫోటోలు తీసుకుని వివరాలను అడిగి తెలుసుకున్నారు... పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎస్.కె ఖలీల్ సూచించారు. కేంద్ర బృందం వెంట సిపిఓ ఆఫీసర్ చైతన్య ఎంపీడీవో రామచంద్రరావు డి హర్ష పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఉన్నారు.

## గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత

**చౌటుప్పల్, ఏప్రిల్ 23(జనం సాక్షి):**
గోవులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. సూర్యాపేట జిల్లా కోదాడ సంతలో కొనుగోలు చేసి హైదరాబాద్‌కు బొలెరో వాహనంలో ఒక ఎద్దు, 9 ఆవులను తరలిస్తుండగా మల్కాపురంలో పట్టుకున్నట్లు తెలిపారు.డ్రైవర్ ఎస్‌కె ఆరీఫ్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి...

**తుంగతుర్తి ఏప్రిల్ 23(జనంసాక్షి)**
ప్రతి రైతు తప్పనిసరిగా తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని సంఘం గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి సోకడం వల్ల పాల దిగుబడి తగ్గిపోతుందని తద్వారా రైతుకు ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. ఈ మేరకు గ్రామంలో 146 పశువులకు టీకాలు వేశారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి డాక్టర్ నరేష్. సిబ్బంది నాగరాజు. రవి గోపాలమిత్ర శ్రీనివాస్ రెడ్డి. పశుమిత్ర గణిత తో పాటు రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**దేవరకొండ,ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
దేవరకొండ మండల కేంద్రంలోని ముదిగొండ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 6 గంటలకు 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రాజేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముదిగొండ సబ్ స్టేషన్ లో 33 కెవి లైన్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ముదిగొండ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రైతులు, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఎంపీ లాడ్స్ పనులను పరిశీలించిన కేంద్ర బృందం

**కోదాడ,జనంసాక్షి:**
మండల పరిధిలోని శాంతినగర్ అనంతగిరి,పాతగోల్ తండా,అజ్మీర తండా గ్రామాలలో గతంలో జరిగిన ఎంపీ లాడ్స్ పనులను వర్క్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ఎస్కే ఖలీల్ ఆధ్వర్యంలో కేంద్ర బృందం పరిశీలించింది.పనులకు సంబంధించిన ఫొటోలు తీసుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్కే ఖలీల్ మాట్లాడుతూ పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వారు పేర్కొన్నారు. వారి వెంట సిపిఓ ఆఫీసర్ చైతన్య,ఎంపీడీవో రామచంద్ర రావు, డిఈ హర్ష,పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**హుజూర్ నగర్, ఏప్రిల్ 23 (జనంసాక్షి):**
ప్రతి ఒక్కరు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు అన్నారు. హుజూర్ నగర్ పట్టణానికి చెందిన యరగాని నవీన్ గ్రూపు వన్ ఉద్యోగం సాధించగా సీఐ చరమంద రాజు బుధవారం నవీన్ ను సన్మానించారు. నవీన్ ఫస్ట్ నుండి సెవెంత్ వరకు స్థానిక వివిఎం స్కూల్ నందు, సెవెంత్ నుండి టెన్త్ వరకు ఏ ఆర్ పి ఎస్ నాగార్జున సాగర్ లో చదివి, ఇంటర్ హైదరాబాద్ లో పూర్తిచేసి, శ్రీరామ్ ఐఏఎస్ అకాడమీ నందు సివిల్స్ కోచింగ్ తీసుకొని ప్రస్తుతం ఉద్యోగం చేసుకుంటూ పట్టుదలతో చదివి గ్రూప్ లో 471 మార్క్స్ తో 210 ర్యాంక్ సాధించినాడు. ప్రతి ఒక్కరు నిర్దిష్ట లక్ష్యం పెట్టుకొని, క్రమ శిక్షణతో, పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని యువతకు సూచించారు.





## ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న పంట ఆయిల్ పామ్ సాగు

**కోదాడ,జనంసాక్షి:** ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లయితే ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని పతాంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ కోదాడ డివిజన్ అధికారి పి.వెంకటేష్ బుధవారం అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ డివిజన్ పరిధిలో పామాయిల్ సాగు చేస్తున్న రైతులు పామాయిల్ గెలలు కోసుకొని రైతులందరికీ దగ్గరగా ఉన్న టీబీ పాలెం కలెక్షన్స్ సెంటర్ నందు తమ పామాయిల్ తోటలో గెలలను వేసి కలెక్షన్ సెంటర్ నందు వేయడం జరుగుతుందని వారు తెలిపారు.అక్కడ నుండి పతాంజలి కంపెనీ నియమించిన ట్రాన్స్పోర్ట్ ద్వారా సకాలంలో ఫ్యాక్టరీకి చేరవేయడం జరుగుతుందని ఈ మేరకు వారు పేర్కొన్నారు.ఎటువంటి దళారి వ్యవస్థ లేని పంట ఆయిల్ పామ్ పంట,వరి సాగు చేసి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న రైతులు పామాయిల్ సాగు చేసి దళారీ వ్యవస్థని తరిమికొట్టే విధంగా పామాయిల్ పంటను విస్తరించాలని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కోదాడ డివిజన్ పరిధిలో ఉన్న రైతులు,తమకు సహకరించిన పతాంజలి కంపెనీ వారికి సూర్యాపేట జిల్లా రైతాంగం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.వారి వెంట క్షేత్ర సహాయకులు మట్టపల్లి నరేష్,బాలబోయిన లక్ష్మణ్, రైతులు ఉన్నారు.

## అగ్ని వీరుకు ఎంపికైన శ్రీ విద్యా భారతి పాఠశాల పూర్వ విద్యార్థి



**తుంగతుర్తి ఏప్రిల్ 23 (జనంసాక్షి)** అగ్ని వీరుకు తమ పాఠశాల పూర్వ విద్యార్థి మట్టపల్లి ముఖేష్ ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం పాఠశాలలో పూర్వ విద్యార్థిని ఘనంగా సన్మానించారు. దేశానికి సేవ చేయడం ఎంతో అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చేపూరి కృష్ణయ్య. ప్రిన్సిపాల్ పి మల్లయ్య. పాఠశాల డైరెక్టర్లు కోట వెంకట గోపాల్. ఎండి నజీర్. ఉపాధ్యాయులు లింగమూర్తి. సురేష్. అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీఈ జేఏసీ కో చైర్మన్ గా నిమ్మల శ్రీనివాస్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో టీజీఈ జేఏసీ జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ ను కో చైర్మన్ గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాయకులకు, టిపిటియు రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సుమారుగా 200కు పైగా ఉన్న అన్ని సంఘాలు ఒకే తాటిపైకి ఆనందంగా ఉందని అన్నారు.దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.రాష్ట్ర సంఘ కార్యాచరణను తప్పకుండా అమలు చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

## సివిల్స్ లో స్టేట్ 231 వ ర్యాంకు సాధించిన చింతకాని మండల వాసి నర్సింశెట్టి చరణ్ తేజ



**చింతకాని , ఏప్రిల్ 22 (జనంసాక్షి):** చింతకాని మండల పరిధిలో మత్కేపల్లి నామవరం గ్రామానికి చెందిన నర్సింగ్ శెట్టి హరినాథ్ బాబు చిన్న కుమారుడు నర్సింశెట్టి చరణ్ తేజ,సివిల్స్ ఐఏఎస్ విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా 231 ర్యాంక్ సాధించాడు. చరణ్ తేజ తండ్రి హరినాథ్ బాబు గత 30 సంవత్సరాల క్రితం మత్కేపల్లి నామవరం గ్రామం నుండి హైదరాబాదు ఉద్యోగరీత్యా వెళ్లారు ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసుకుంటూ తన ఇద్దరు కుమారులను కష్టపడి చదివించారు. పెద్ద కుమారుడు సాఫ్ట్వేర్ ఉద్యోగం ద్వారా అమెరికాలో స్థిరపడ్డారని రెండో కుమార్ చరణ్ తేజ హైదరాబాదులోనే ఉంటూ పోటీ పరీక్షలు కి కోచింగ్ తీసుకుని సివిల్స్ పాస్ అయ్యారని తెలిపారు. కష్టపడి చదివి సివిల్స్ లో రాష్ట్రవ్యాప్తంగా 231వ ర్యాంకు సాధించాడని, ఎంత గొప్ప ర్యాంకు సాధించి మండలానికి పుట్టిన గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన చరణ్ తేజ కు అతని యొక్క కుటుంబ సభ్యులను గ్రామస్తులు మండల ప్రజలు అభినందనలు తెలియజేసారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాలలో నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ





**నాగార్జునసాగర్, ఏప్రిల్ 22 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ దాసరి రాజశేఖర్ తెలిపారు. నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలలో మూడవ స్థానంలో నిలిచిందని, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సహస్ర 982 మార్కులతో నల్లగొండ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి స్థానం సాధించిందని బైపీసీ విభాగంలో పి నాన్సీ 971 మార్కులతో నల్లగొండ జిల్లాలో ద్వితీయ స్థానం సాధించిందని, కాలేజ్ మొత్తం పర్సంటేజ్ 64.58, ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కళాశాల అధ్యాపక సిబ్బందిని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దాసరి రాజశేఖర్ అభినందించారు.

## రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన గురుకుల విద్యార్థులకు సన్మానం

### ప్రభుత్వ గిరిజన గురుకుల కళాశాల విద్యార్థుల అద్భుత ఫలితాలు

### అభినందించిన ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్





**దేవరకొండ, ఏప్రిల్ 23 (జనంసాక్షి)** ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో దేవరకొండ ప్రభుత్వ గిరిజన గురుకుల కళాశాలలోని ఆణిముత్యాలు సత్తా చాటారని, పెద్దపెద్ద నగరాల్లో పేరుమోసిన కార్పొరేట్ కళాశాలల్లో లక్షల రూపాయలు ఖర్చు చేసి చదువుకున్న విద్యార్థులకు ఏమాత్రం తీసిపోమని నిరూపించారని ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ అన్నారు. పట్టణం లోని గిరిజన గురుకుల కళాశాలలో బైపిసి భాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న కేతావత్ అఖిల 996 /1000 మార్కులు, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జటావత్ కృష్ణవేణి 467/470 మార్కులు సాధించి రాష్ట్ర ద్వితీయ స్థానం కైవసం చేయడం శుభ పరిమాణం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల నిరంతర అధ్యయనం,కృషి, పట్టుదల, అధ్యాపకుల నాణ్యమైన బోధన, ప్రిన్సిపాల్ నిరంతర పర్యవేక్షణలో ఉన్నతమైన ఫలితాలు సాధ్యమైనట్లు తెలిపారు. కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాల, అధ్యాపకుల, తల్లితండ్రుల పేరు నిలబెట్టారని అన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, టియుసిఐ జిల్లా అధ్యక్షులు హుస్సేన్ పాల్గొని మాట్లాడుతూ పీఎం మోడీ సర్కార్ కార్పోరేట్, పెట్టుబడిదారులకు అను కూలంగా ఉంటూ వారికి ప్రయోజనాల చేకూర్చే విధానాలను రూపకల్పన చేస్తున్నారని విమర్శిం చారు. కనీస వేతనాలను అమలు చేయకుండా జీవన ప్రమాణాలు మెరుగుపరచకుండా ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ పని గంటలను పెంచుతూ కనీస ఉద్యోగ భద్రతను కల్పించలేదని అన్నారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 49 లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించారని అన్నారు.సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలని, కనీస వేతనము నెలకు 26వేలు ఇవ్వాలని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, రోజువారి కూలీ 600 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.మే 6న సూర్యాపేట జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు కాసర్ల శ్రీను, ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు వల్దాస్ శ్రీను, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, ఏఐటీయూసీ నాయకులు ఖమ్మంపాటి రాము, ఐఎన్టియుసి ట్రాన్స్ పోర్ట్ యూనియన్ నాయకులు పాపన్న తదితరులు పాల్గొన్నారు.





## రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతగా సిద్ధం చేసుకోవాలి

### మిల్లులకు తరలించిన ధాన్యాన్ని సకాలంలో దిగుమతి చేసుకోవాలి : సివిల్ సప్లై డిఎం శ్రీలత

**కల్లూరు ఏప్రిల్ 23(జనంసాక్షి)**
కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ గ్రామం సమీపాన శివాలయం ఆవరణలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అదేవిధంగా కల్లూరు పట్టణంలో గల పలు రైస్ మిల్లులను సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీలత, కల్లూరు ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్ బుధవారం పరిశీలించారు. మిల్లుల యజమానులు ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకొని ఇచ్చిన టార్గెట్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం శుభ్రం చేసుకొని నాణ్యతగా తేమ శాతం 17 లోపు ఉండే విధంగా ధాన్యాన్ని సిద్ధంగా ఉంచాలని అన్నారు. కొనుగోలుకేంద్రాల్లో కాంటాలు వేసిన ధాన్యం బస్తాలను కూడా ఆలస్యం చేయకుండా మిల్లులకు వెంటనే తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పులి సాంబశివుడు ఉన్నారు.



## పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా పాకిస్థాన్ జెండా దగ్ధం

### టూరిస్టుల మీద టెర్రరిస్టుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం బీజేపీ పట్టణ అధ్యక్షులు డబ్బీకర్ సహేష్

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 23(జనంసాక్షి):**
కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి ని ఖండిస్తూ బుధవారం నాడు భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు డబ్బీకర్ సహేష్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ జెండాను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా డబ్బీకర్ సహేష్ మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గాం లో మంగళవారం జరిగిన టూరిస్టుల మీద టెర్రరిస్టుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేకల చొక్కా రెడ్డి, రచ్చ సత్యనారాయణ, తండ రమేష్, వంగూరి రాజు, చేరాల లింగయ్య, గోలనుకొండ ప్రభాకర్, బైరు వెంకటేష్, చీటుకుల అంబదాస్ , కొండ నరేందర్, చెరుకు రాజు, నవీన్, వగూరి సిద్దు, మూతపురం రవి, బడుగు శ్రీకాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు

### సురేష్ బాబు తోటమల్లకు ఆహ్వానం..



**భద్రాచలం ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణానికి చెందిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు సురేష్ బాబు తోటమల్ల కు ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో పాల్గొనాలని ఆహ్వానం అందింది. ISO గుర్తింపు పొందిందిన శ్రీ శ్రీ కళావేదిక అధ్వర్యంలో మే 10 ,11 తేదీలలో ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు పట్టణంలో నిర్వహించనున్న ప్రపంచ సాహితీ సంబరాలలో పాల్గొనాలని అంతర్జాతీయ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఉగాది పురస్కార్ అవార్డ్ గ్రహీత డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డా. టి పార్థసారధి లు ఈ మేరకు ఆహ్వాన పత్రం సురేష్ బాబు తోటమల్లకు పంపించారు. సాహితీ పట్టాభిషేక ఉత్సవములు, ప్రపంచ కవితోత్సవం, సాహిత్య సదస్సులు, కళాప్రదర్శనలు, పుస్తకావిష్కరణలు ఉంటాయని, ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డులు కైవసం చేసుకోనున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. తేగడ హైస్కూల్ లో ఫిజిక్స్ టీచర్ గా పనిచేస్తూ ఇప్పటికే వివిధ రంగాలలో పలు అవార్డులు సొంతం చేసుకున్న సురేష్ బాబు కి ప్రపంచ సాహితీ సంబరాలకు అహ్వానం అందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు తోటమల్ల మాట్లాడుతూ సదసులో పాల్గొని తన కవితా గళాన్ని వినిపిస్తానని తనకు ఆహ్వానం పంపిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**చంద్రుగొండ, ఏప్రిల్ 23( జనం సాక్షి):**
అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకటరమణ తెలిపారు. బుధవారం మధుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 236 మంది ఉండగా మొదటి దఫా 42 మందికి ఇల్లు మంజూరైనట్లు తెలిపారు. మిగతా వారికి కూడా రెండవ మూడవ ఫేజ్ లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని ఇతరులు చెప్పే మాటలు నమ్మవద్దని తెలిపారు. మంజూరైన వారిలో ఎస్టీలకు 22 బీసీలకు ఎనిమిది ఓసీలకు ఒకటి ఎస్సీలకు 11 చొప్పున ఇల్లు మంజూరు అయినట్లు తెలిపారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆది నారాయణ ప్రత్యేక దృష్టి సారించి ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో ముందస్తుగా అత్యవసరంగా కావలసిన వారికి ఇల్లు మంజూరు అయ్యేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీని ఆదేశించారని దానికి అనుగుణంగానే మొదటి ఫేస్ లో ఇల్లు మంజూరయ్యాయి అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సుంద్రు విజయ్, మాజీ సర్పంచ్ పద్దం వినోద్ ,నల్లమోతు రవి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ నాభిశిల బొడ్రాయి, ముత్యాలమ్మ వారి, అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ.

- పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

- ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన వల్లూరిపల్లి వంశీకృష్ణ, గ్రామ ప్రజలు

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం ఇరవెండి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ నాభిశిల బొడ్రాయి, ముత్యాలమ్మ వారి, అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయి కి కొబ్బరికాయ కొట్టి, ఆంజనేయ స్వామి వారి గుడిలో ముత్యాలమ్మ తల్లి గుడిలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, స్థానిక మాజీ సర్పంచ్ కొర్స లక్ష్మి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కేసులు నిర్బంధాలకు తగ్గేది లేదు

### ప్రజాసమస్యలపై పోరాడుదాం - ఎమ్మెల్సీ తాతా మధు



**కారేపల్లి, ఏప్రిల్23(జనంసాక్షి) :**
ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులతో నిర్బంధాలు, ఇబ్బందులు పెడుతుందని వాటికి తగ్గేది లేదని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు అన్నారు.బుధవారం కారేపల్లిలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ చరిత్ర అంతా అణిచివేతల తోనే ముడిపడి ఉందని 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని నిర్బంధాలను అణిచివేసిందన్నారు. మలిదశ ఉద్యమంలో బీఆర్ఎస్ వ్యవస్థాపకులు కేసీఆర్ నాయకత్వంలో సచ్చుడో... తెలంగాణ వచ్చుడో అని తెగింపుతో తెలంగాణ యావత్తు పోరాటం చేయటం ద్వారా తెలంగాణ సాధించుకున్నామన్నారు. సాధించిన తెలంగాణను అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి రోల్ మోడల్గా నిలిపిన చరిత్ర కేసీఆర్దన్నారు. ప్రజలు హామీలతో వంచించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ 16 నెలలలోనే రాష్ట్రాన్ని దివాళా తీయించిందన్నారు. కాంగ్రెస్ పాలన దానిలో భాగస్వామ్యులైన మంత్రులకే అర్ధం కావటంలేదని ఎద్దేవా చేశారు. రుణమాఫీ అంటూ రైతులను నిలువునా ముంచారని, రైతు భరోసా అమలు ఆగిపోయిందని, భూ భారతితో రైతులను భయ పెడుతున్నారన్నారు. ఢిల్లీకి డబ్బుమూటలు పంపటానికి హైడ్రా డ్రామా, ఓయూ భూముల అమ్మకాలకు తెగబడ్డారన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమని, దానికి సన్నహకంగా ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్స బహిరంగసభ అని అన్నారు. బహిరంగ సభకు భారీగా తరలిరావాలని కోరారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న వెంకిట్యాతండా బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు భాస్కర్ ను పరామర్శించి ఆర్థికసాయం చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, మాజీ వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు ముత్యాల వెంకటప్పారావు, నాయకులు అడపా పుల్లారావు, పిల్లి వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీనివాసరావు, బానోత్ రాందాస్, జూపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం



**ఖమ్మం, (జనం సాక్షి):**
జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకలపై దారుణంగా కాల్పులు జరిపి 26 మంది భారతీయులను చంపేయడం అత్యంత కిరాతక చర్య అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. బుధవారం సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ టి రోడ్ నిర్మల్ హృదయ్ హై స్కూల్ వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం ముసుగులో ఎవ్వరూ చేసినా వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ లో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత సాధారణ పరిస్థితులు ఏర్పడ్డాయి అని ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్ షా చెప్పడం శోచనీయం అని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి దేశంలో వచ్చిన తర్వాత మత ఉన్మాద ఘటనలు పెరిగాయని, మత ఉగ్రవాదుల సంస్థలను నిలువరించేందుకు కేంద్రం ఏమి చర్యలు చేసిందో దేశ ప్రజలకు మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలపై ఆర్థిక భారాలు వేయడం, దేశాన్ని గుండుగుంతగా కార్పొరేట్ సంస్థలకు అమ్మేయడం చివరికి భారత పర్యటనకు రక్షణా కూడా ఇవ్వలేని పరిస్థితులను మోడీ ప్రభుత్వం తెచ్చింది అని తీవ్రంగా విమర్శించారు. ఇంటిలిజెన్స్ అధికారులు తీరు అత్యంత పేలవంగా ఉంది అని, కనీసం ఉగ్రవాదుల కదలికలను కూడా గుర్తించలేని పరిస్థితుల్లో ఇంటిలిజెన్స్ వుంది అని విమర్శిస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ఇటువంటి ఉగ్రవాదుల దాడులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల ఏరివేతకు అన్ని పార్టీల సహకారం ఉంటుంది అని, కానీ మోడీ ప్రభుత్వం ఇటువంటి సంఘటనలు పట్ల చిత్తశుద్ధితో పని చేయాలని డిమాండ్ చేశారు . ప్రపంచంలో, భారత దేశంలో అది ఏ మతం ఉన్మాదం అయినా అందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. వెంటనే ఈ ఉగ్రవాదుల చర్యలపై విచారణ జరిపి గుర్తించి ఉరిశిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు జబ్బార్, దొంగల తిరుపతిరావు, మీరా సాహిబ్, బండారు రమేష్, .మనోహర్, మెరుగు సత్యనారాయణ , భుక్యా శ్రీనువాసురావు, వై శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, నాగులు మీరా, వజేనేపల్లి శ్రీనువాసురావు, బి.ఉపేంద్ర , కళ్యాణం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

**నాగార్జునసాగర్,ఏప్రిల్ 23(జనంసాక్షి)**
మంగళవారం సాయంత్రం జమ్మూ కాశ్మీర్లో హిందూ టూరిస్ట్ ల పై ముష్కరులు దాడి చేసి 27 మందిని మట్టు పెట్టినందుకు నిరసనగా బుధవారం నందికొండ మున్సిపాలిటీ జేఏసీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. మాజీ కౌన్సిలర్ రమేష్ జీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వర్తక సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నజీర్, కిషోర్, గణేష్, రంగరాజు, సంగమేశ్వర క్లాత్ మర్చంట్ శంకర్, మున్నాభాయ్, యోహాను, కాంపల్లి రామస్వామి, ఆర్టిస్ట్ స్వతంత్ర సత్యనారాయణ, బిల్డర్ ముత్యాలముగ్గు అధ్యక్షులు మంజల జనార్దన్, గాజుల రాము, ఆత్మకూరు రమణయ్య, వల్లపు నాగార్జున, ఆలేటి గురవయ్య, వేమవరపు రాములు తదితరులు పాల్గొన్నారు.

## కశ్మీర్ లో టూరిస్టుల పై జరిగిన ఉగ్రదాడి నీ ఖండిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం



**ఖమ్మం, ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
ఖమ్మం బుధవారం ఎన్ఎస్టి రోడ్లో సీపీఐ ఆధ్వర్యంలో కాశ్మీర్ లో టూరిస్టుల పై ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. పెద్ద ఎత్తున ఖబర్ధర్ ఉగ్రవాదులరా పాకిస్తాన్ డాం డాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నపాకిస్తాన్ కు వెంటనే బుద్ధి చెప్పాలని 26 మందిని పొట్టన పెట్టుకున్న వాళ్ళని వదిలిపెట్టవద్దని కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని జరిగిన దుర్ఘటన పై విచారణ జరిపించాలని ఉగ్రవాదులను పూర్తి తుడిచి పెట్టాలని ఇలాంటి దాడులను సీపీఐ పార్టీ పూర్తిగా ఖండిస్తుందని సలాం అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, జ్వల నరసింహారావు, చాన, ఎండి రహమాన్, రమణ, ఎండి మజీద్, ఖాసిం పాషా, రాజు, శ్రీ దేవి, పిచ్చయ్య, అక్బర్, జహూర్ తదితరులు పాల్గొన్నారు .

## కాశ్మీర్లో భారత పర్యాటకులపై కాల్పులు జరిపిన ముష్కరులను పట్టుకుని కాల్చి చంపాలి : లింగాల రవికుమార్

**ఖమ్మం, ఏప్రిల్ 23 (జనంసాక్షి)**



బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ భారత పర్యాటకులు పై ముష్కరులు చేసిన దాడిని ఖండించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బైసారన్ వహల్గాం సమీపంలో కశ్మీర్లో భారత పర్యాటకులపై లష్కర్ తోయిబా తాలూకు ముసుగు సంస్థ టిఆర్ఎఫ్ ముష్కరులు భారత పర్యాటకులు 26 మంది కాల్చి చంపడం 20 మందికి పైగా గాయాలు పాలు చేయడం అమానుషమని పిరికిపంద చర్యని మానవత్వం లేని ముష్కరులు అమాయకుల ప్రాణాలను తీసి రాక్షసానందం పొందడం సిగ్గుమాలినచర్యని లింగాల రవికుమార్ అన్నారు పేర్లు మతం అడిగి చంపడం మత ఉన్మాదానికి పరాకాష్టని ఉగ్రవాదులను వెంటనే పట్టుకొని శిక్షించి చనిపోయిన భారత పర్యాటకుల కు ఆత్మ శాంతి చేకూర్చాలని కేంద్ర ప్రభుత్వానికి లింగాల రవికుమార్ విజ్ఞప్తి చేశారు. చనిపోయిన కుటుంబా లను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని లింగాల కోరారు.

# అంబేద్కర్ ఆశయాల బాటలో బీజేపీ

## బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

**భద్రాచలం ఏప్రిల్ 23 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన, జిల్లా జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ చింతలచెరువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయాల బాటలో బిజెపి నడుస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు. తొలత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బిక్కులాల్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ ఖండించిందని, వారి జీవితం మొత్తం అవమానాల మధ్య కొనసాగిందన్నారు. అంబేద్కర్ ప్రతిపాదించిన హిందూ కోడ్ బిల్లుకు మద్దతు ఇవ్వకపోవడం, ఆయనను పార్లమెంటుకు రాకుండా అడ్డుకోవడం, మరణానంతరం మర్యాదలు చేయకపోవడం వంటి అనేక ఉదాహరణలు వెల్లడించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అంబేద్కర్ సిద్ధాంతాలను గౌరవిస్తూ పలు పథకాలు అమలు చేస్తోందని వివరించారు. రాజ్యాంగ దినోత్సవంగా నవంబర్ 26ను ప్రకటించడం, పంచ తీర్థాల అభివృద్ధి, భీమ్ యాప్ ప్రారంభించడం వంటి కార్యక్రమాల ద్వారా అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. కేంద్ర మంత్రివర్గంలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రులకు ప్రాధాన్యత ఇవ్వడం, న్యాయమూర్తుల నియామకాల్లో సమానత పాటించడం, 33 శాతం మహిళల రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం వంటి అంశాలు బీజేపీ కట్టుబాటును చాటుతున్నాయన్నారు. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రదాడిపై విచారం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండేందుకు ప్రజలంతా ఏకతాటిపై ఉండాలని కోరారు. ప్రధానమంత్రి మోదీ ఉగ్రవాద నిర్మూలనకు దృఢసంకల్పంతో ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, కో కన్వీనర్ బాలరాజు, మెట్ట వెంకటేష్, భద్రాచలం మండల అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు నాగబాబు, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రుల సమావేశం

## హాజరైన డీఈవో వెంకటేశ్వర చారి

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 23 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం అంజనాపురం ఎంపీపీ ఎస్ పాఠశాల నిర్వహించిన ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో డి ఈ ఓ వెంకటేశ్వర చారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పాఠశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో భాగంగా పాఠశాలలో జరుగుతున్న ఏఐ ప్రోగ్రాం గురించి వారి యొక్క ప్రోగ్రెస్ గురించి, విద్యాభివృద్ధిలో పేరెంట్స్ టీచర్స్ పాత్ర గురించి వివరించారు. ఇందులో భాగంగా అంజనాపురం పాఠశాలలో జరుగుతున్న ఏఐ ప్రోగ్రాం గురించి విద్యార్థులు తల్లిదండ్రులతో చర్చించి మాట్లాడి పాఠశాల గురించి వివరించారు. డిఈఓ అంజనాపురం పాఠశాల అభివృద్ధి పథంలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉన్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాల చాలా అందంగా మంచి వాతావరణంలో మంచి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు మీకు ఉన్నారని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. డిఈఓ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్, నోట్ బుక్స్ అందించి ఈ వేసవి సెలవులలో వాటిని రాసే విధంగా సూచనలు చేశారు. అలాగే ఐదవ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ డే సందర్భంగా కేక్ కట్ చేసి వారి సమక్షంలో విద్యార్థులకు ఆహ్లాదాన్ని పంచారు. అలాగే పిటిఎం సభ్యులు, ఏ ఏ పి సి చైర్మన్, టీచర్స్ డీఈవో కి చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ టీ కిషన్ రావు, ఉపాధ్యాయులు టి బాబు రావు, ఎస్ శంకర్, ఎస్ సునీత, బి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాగులవంచలో భూభారతి చట్టంపై

# అవగాహన సదస్సు

## చింతకాని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు

**ఖమ్మం, ఏప్రిల్ 23 (జనంసాక్షి)**



నేడు చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో వివిసి వంకాయలపాటి వీరయ్య చౌదరి ఫంక్షన్ హాల్లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ఉంటుందని చింతకాని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టం - 2025 పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గురువారం (తేదీ. 24-04-2025) ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ , ముజామ్మిల్ ఖాన్ అడిషనల్ కలెక్టర్ , రెవెన్యూ డివిజనల్ అధికారి హాజరవుతున్నారు. కావున మండలంలోని రైతు సంఘాల నాయకులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, ఈ సదస్సుకు సకాలంలో హాజరు కాగలరని కోరారు.



# మార్మోగిన కంఠ మహేశ్వర నామస్మరణం

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం కొండ వనమాల సీతారాం పురం గ్రామంలో కంఠమహేశ్వరుడు విగ్రహ ప్రతిష్ఠకార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ గౌడ కులదైవం కొలువుదీరింది.గౌడ కులస్తుల ఆశలు ఆకాంక్షల కు అద్దం పడుతూ భవిష్యత్తులో వారి కోరికలను తీర్చే కొంగుబంగారంగా కంఠమహేశ్వర స్వామి కొలువు తీరారు.

ఖమ్మం (జనంసాక్షి)

## వేద పండితుల మంత్ర ఘోష నడుమ విగ్రహ ప్రతిష్ట

- కొండవనమాలలో కొలువుదీరిన గౌడ కుల దైవం
- శ్రీ బాలాజీ స్టేట్ అధినేత వత్సవాయిరవి ఆధ్వర్యంలో ప్రతిష్ఠ మహోత్సవాలు
- సబ్బండ వర్గాలను ఏకం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ : వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- దైవచింతనతో మానసిక ప్రశాంతత : శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి













శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి రేణుక పుణ్య దంపతుల ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్ల కల సహకారం అయింది. వేద మంత్రాల నడుమ భక్తుల జయ జయ ద్వానాల తో విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ కంఠ మహేశ్వర స్వామి సురమాంబ దేవిల విగ్రహ ప్రాణ ప్రతిష్ట ను జెట్టి లు ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామ ప్రజలందరూ వేకువ జామునే పుణ్య స్నానాలు ఆచరించి ఆలయం వద్దకు చేరుకొని ఉదయం 7:54 గంటలకు విగ్రహ ప్రతిష్ట తంతు ముగించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆవిష్కరించారు. అనంతరం ఆలయం వద్ద మహా అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల గ్రామ లకు చెందిన వేలాది మంది స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి సేవలో తరించారు. తదుపరి స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

**సబ్బండవర్గాలను ఏకంచేసిన మహా మనిషి**

సంపండవర్గాలను ఏకం చేసి రాజ్యాధికారాన్ని చేపట్టిన మహా మనిషి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వైరా ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్ కొనియాడారు. ఆనాడే బడుగు బలహీన వర్గాలను ఒక తాటిపైకి తెచ్చి తనకంటూ సొంత సైన్యం ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను చేజిక్కించుకున్నారని తెలిపారు. ఆ కోటనుండే ప్రజల ఆశలు ఆకాంక్షలను నిర్వర్తించే విధంగా ప్రజాపాలన కొనసాగించారన్నారు. అంతేకాకుండా పోరాటస్ఫూర్తినింపారని, దృఢమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆనాడే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిరూపించారని తెలియజేశారు.

**ధర్మాన్ని కాపాడితే మనల్ని కాపాడుతుంది**

దైవచింతనతో మానసిక ప్రశాంతత కలిగిద్దని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి పేర్కొన్నారు.. ప్రతి ఒక్కరూ దైవ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ధర్మాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే నాకు జన్మనిచ్చిన గ్రామంలో మా కుల దైవం కంట మహేశ్వర స్వామి సురుమాంబదేవిల ఆలయాన్ని నిర్మించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కార్యాలయపు ఇన్చార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి, కొనిజర్ల మాజీ ఎంపీపీ, గ్రామ పెద్దలు గోసు మధు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, గోప నాయకులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్, గుడిద శ్రీనివాసరావు గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, బెల్లంకొండ శరత్ గౌడ్,కుక్కల నాగేశ్వరరావు గౌడ్, గ్రామ గౌడ కుల పెద్దలు వత్సవాయి పుల్లయ్య, పొలగాని సుధాకర్, మరీదు వెంకయ్య, మోతపోతుల వెంకటేశ్వర్లు, మరీదు నాగేశ్వరరావు, పొలగాని లక్ష్మీనారాయణ, బొజ్జగని రమేష్, యాదవ్ సంఘం పెద్దలు, పెద్ద గొల్ల జానబోయిన మల్లయ్య, గోసు సాయిబాబు, బొరిగల పుల్లయ్య, సింగాల కృష్ణ బాలాజీ ఎస్టేట్ కార్యాలయం ఇన్చార్జి పోగుల రవికుమార్, కార్యాలయపు సిబ్బంది మార్కెటింగ్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.